క్లుప్తంగా

నేడు సర్వసభ్య సమావేశం

పెద్దేముల్: తట్టెపల్లి వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు సీఈఓ రాజమౌళి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు చైర్మన్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన సమీక్ష ప్రారంభం కానుందని, సంఘం సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

'టెట్' అర్హత ఫీజు తగ్గించాలి

నవాబుపేట: ఉపాధ్యాయ అర్హత 'టెట్' దరఖాస్తు ఫీజు తగ్గించాలని బీఆర్ఎస్ నాయకుడు శాంతకుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రుసుం పెంపుతో పేద, మధ్య తరగతి అభ్యర్థులపై అధిక భారం పడనుందని పేర్కొన్నారు. ఇది వరకు టెట్ ఒక పేపర్‌కు దరఖాస్తు రూ.200, రెండు పేపర్లకు రూ.300 ఉండేదని, ఈ సారి ఒక పేపర్‌కు రూ.1000, రెండు పేపర్లకు 2000లను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అంతే కాకుండా పరీక్ష 11 జిల్లా కేంద్రాల్లోనే ఉంటుందని ప్రకటించడం దారుణమన్నారు. దూరభారం, ఆర్థిక భారాన్ని దృష్టిలో పెట్టుకొని, విద్యార్థుల సౌకర్యార్థం గతంలో చేపట్టినట్లే 33 జిల్లా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించాలని, ఫీజు తగ్గించాలని కోరారు.

మహాలక్ష్మి జయంత్యుత్సవం



విశేష అలంకరణలో అమ్మవారు

కొడంగల్: పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం అమ్మవారి జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పుష్పాలతో అమ్మవారిని అలంకరించి, విశేష పూజలు చేశారు. ఆస్థాన మండపంలో అమ్మవారిని తిరుచ్చిపై వేంచేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

కొనసాగుతున్న నిత్యమాల

నవాబుపేట: మండల పరిధి నారెగూడ గ్రామంలో నవజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి 11వ రోజైన సోమవారం నిత్యపూలమాల అలంకరణ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగ్యాడ పర్మయ్య, దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్, గ్రామస్తులు అనంతయ్య, హన్మంత్, ఎండీ సర్దార్, శంకరయ్య, కృష్ణ, శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తిరుకల్యాణ ఉత్సవాలు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ (ఈసీటీ) ఆదిలక్ష్మి అలివేలు మంగా సమేత బాలాజీ వేంకటేశ్వర స్వామి తిరుకల్యాణ మహోత్సవాలు సోమవారం ముగిశాయి. చివరి రోజు స్వామివారు గుట్ట మీది నుంచి మంఖాల్ ఆలయానికి చేర్చారు. ఈ కల్యాణోత్సవాల్లో భాగంగా నాలుగు రోజుల పాటు, మంఖాల్ నుంచి స్వామివారిని గుట్టపై తీసుకు రావడం కల్యాణం, ఎదుర్కోలు, రథోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలను విజయవంతం చేసినందుకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ భక్తులకు, పోలీసు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ వంశపార్య ధర్మకర్తలు శేషం జగన్నాథచార్యులు, సింహచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రాజు

తుక్కుగూడ: తుక్కుగూడ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ గ్రామానికి చెందిన కప్పల రాజు నియామకమయ్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బెర్రీ రాజ్‌కుమార్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



గోపాలస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్‌లో కల్కిదోనగుట్ట గోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండరీ, ట్రస్టు చైర్మన్ సిద్ధాంతి పట్టాభిరామశర్మ, కార్యవర్గ ముఖ్య సభ్యులు కృష్ణమూర్తి శర్మ, నితిన్‌శర్మ, రాము, ప్రముఖ వ్యాపారవేత్త శ్యాంసుందర్, మల్లయ్య పాల్గొన్నారు.

రంగులమయం.. హోలీ సంబురం

అన్ని మండలాల్లో సోమవారం హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నా పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ వేడుకల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచే పిల్లలు వీధుల్లో తిరుగుతూ కనిపించిన వారిపై రంగులు చల్లుతూ ఉత్సాహంగా పండగను జరుపుకొన్నారు. యువకులు కేరింతలు కొడుతూ, రోడ్డుపైకి వచ్చి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ సందర్భంగా ఏ వాడల్లో చూసినా రంగులమయం కనిపించింది. ఆదివారం రాత్రి పట్టణాల్లోని అన్ని కాలనీల్లో కాముని దహనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి హోలీ వేడుకలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాలకు చెందిన వారితో పాటుగా స్థానికలందరూ కలిసి మెలసి హోలీ వేడుకలను జరుపుకొన్నారు.



షాబాద్: షాబాద్‌లో హోలీ సంబరాల్లో యువకులు



చేవెళ్లలో..



మొయినాబాద్: సురంగల్‌లో..



మొయినాబాద్: హోలీ ఈవెంట్‌లో యువతులు



మొయినాబాద్ రూరల్: హిమయత్‌నగర్‌లో..



చేవెళ్లలో కామునిదహనం చేస్తున్న ప్రజాప్రతినిధులు



కొందుర్గులో హోలీ వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు



మొయినాబాద్ రూరల్: జీవన్‌గూడలో..



షాబాద్: సాయిబాలాజీ వెంచర్‌లో వేడుకలు



షాబాద్: హోలీ వేడుకల్లో బీజేపీ నేతలు



షాబాద్: మార్వాడీ సంఘం ఆధ్వర్యంలో హోలీ వేడుకలు



కొత్తూరు: డ్యాన్స్ చేస్తున్న ప్రజాప్రతినిధులు



కొత్తూరు: హోలీ వేడుకల్లో యువకులు



షాబాద్: సంకెపల్లిగూడలో కాముని దహనం



షాబాద్: సంకెపల్లిగూడలో..



నందిగామ: నందిగామలో..



కేశంపేట: హోలీ సంబరాల్లో చిన్నారులు



షాబాద్: తాళ్లపల్లిలో..

విజయానికి ప్రతీక హోలీ

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం హోలీని బీజేపీ నేతలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ సంస్కృతిలో హోలీకి ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. వసంత రుతువుకు ముందు హోలీ వస్తుందని, వాతావరణంలో మార్పులు వచ్చి చలికాలం నుంచి ఎండాకాలంలోకి మారుతుందన్నారు. రాబోవు లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలవడం ఖాయమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల తర్వాత మరో హోలీ జరుపుకుందామన్నారు. కార్యక్రమంలో అందె బాబయ్య, పాతపల్లి కృష్ణారెడ్డి, వంశీకృష్ణ, చెట్ల వెంకటేశ్, మల్చలం మురళీ, ప్యాట అశోక్, హరిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.



హోలీ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి, నాయకులు

వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవుని పడకల్ శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ లట్టుపల్లి రాజ్‌కుమార్‌రెడ్డి ఆలయంలో పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఈఓ స్నేహలత, క్లర్క్ ఆంజనేయులు, ఆలయ చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డి, మధూకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, కృష్ణగౌడ్, రంజిత్‌రెడ్డి, వేద పండితులు పద్మనాభచార్యులు, రామాచారి, శ్రీవాత్సవ, ఆలయ సిబ్బంది, పూజారులు పాల్గొన్నారు.



ధ్వజారోహణానికి పూజలు చేస్తున్న పండితులు

ఎవరికీ పట్టని సమావేశాలు!

- మొక్కుబడిగా హాజరవుతున్న అధికారులు
- సభలో చర్చించడంతోనే సరిపెడుతున్న వైనం
- పరిష్కారం కాని సమస్యలు



సమస్యను అధికారులకు విన్నవిస్తున్న ప్రజాప్రతినిధులు(ఫైల్)

కొత్తూరు: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు.. వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలు.. నిధులు ఇతర అంశాలపై ప్రతీ మూడు నెలలకోమారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయా పథకాలపై సభలో చర్చ జరుగుతోంది. ఇక్కడ చర్చించిన అంశాలను అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయాలి. కాగా ఇంతటి ప్రాధాన్యత ఉన్న సభలకు చాలా మండలాల్లో కీలక శాఖల అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తూ గైర్హాజరవుతున్నారు.

కీలక శాఖల అధికారులు గైర్హాజరు..

వాస్తవంగా మండల సర్వసభ్య సమావేశం ఎజెండాలో 29 అంశాలు ఉన్నాయి. ప్రతి శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికను ఆ శాఖ మండలస్థాయి అధికారులు సభలో చదివి వినిపించాలి. అంతేకాకుండా సభలో ప్రజల పక్షాన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అడిగే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. మండలంలో నిర్వహిస్తున్న సమావేశానికి కాలుష్య నియంత్రణ, పరిశ్రమల శాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్ పోలీసులు, అటవీశాఖ, హెచ్ఎండీఏ శాఖల అధికారులు వరుసగా గైర్హాజరవుతున్నారు. కాగా కొత్తూరు మండలంలో పరిశ్రమలు, రియల్ వెంచర్లు పెద్ద ఎత్తున వెలుస్తున్నాయి. కొన్ని పరిశ్రమల నుంచి ఆయా రకాల కాలుష్యం వెలువడుతుందని బాధిత గ్రామాల ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తెస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో వెలుస్తున్న వెంచర్లలో పాటు కాల్వలను ధ్వంసం చేస్తున్నారు. కనీస నిబంధనలు పాటించడం లేదని సభకు విన్నవిస్తున్నారు. ఆయా గ్రామాల్లో కిరాణా దుకాణాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో యథేచ్ఛగా బెల్టుషాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయాలు చేస్తున్నారు. ఇలాంటి సమస్యలను ప్రజాప్రతినిధులు సభకు తెలుపుతున్న ఆయా శాఖల అధికారుల గైర్హాజరు కారణంగా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీంతో ఆయా శాఖల సమస్యలపై సభలో చర్చిస్తున్న ఎలాంటి ఫలితం ఉండడం లేదని సర్పంచ్‌లు వాపోతున్నారు.

సమాచారం ఇస్తున్న పట్టని అధికారులు..

మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఎంపీడీవో కార్యాలయాలు సమాచారాన్ని ముందుగానే చేరవేస్తున్నాయి. కాగా కొన్ని శాఖల అధికారులు మొక్కుబడిగా హాజరవుతున్నారే తప్పా తమ శాఖల పూర్తి సమాచారాన్ని మాత్రం తేవడం లేదు. మరికొన్ని శాఖల అధికారులు సమాచారం అందిన హాజరుకావడం లేదు. ఇంకొన్ని శాఖల అధికారులు ఒక సమావేశానికి వస్తూ వరుసగా రెండు సమావేశాలకు హాజరుకావడం లేదు.

అన్నిశాఖలకు సమాచారం అందిస్తున్నాం..



మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులకు ముందుగానే సమాచారం అందిస్తున్నాం. కొన్ని శాఖల అధికారులు వరుసగా సమావేశాలకు రావడం లేదు. మరికొన్ని శాఖల అధికారులు కొన్ని సమావేశాలకు వస్తున్నారు. అన్ని శాఖల అధికారులు వస్తేనే గ్రామాల్లో నెలకొన్న వాస్తవ సమస్యలు, వాటి పరిష్కారం కోసం కృషిచేసే అవకాశం ఉంటుంది.

– మధుసూదన్‌రెడ్డి, ఎంపీపీ, కొత్తూరు